చిరునవ్వు

- ఎన్.పూజిత

“అమ్మాయ్ అపర్ణా! ఏం చేస్తున్నావు?” ఇంటావిడ పిలుపు విని పరుగెత్తుకొచ్చింది అపర్ణ.

“మీరా పిన్నిగారూ! రండి... లోపలకు రండి” ఎంతో వినయంగా ఆహ్వానించింది.

ఆమె వచ్చి కూర్చుని ఇల్లంతా కలియజూసి “హూ... ఇల్లంతా చక్కగానే తీర్చి దిద్దుకున్నావుగానీ మేకులు ఎక్కువ కొట్టేశావమ్మా” అంది.

“అబ్బే లేదండీ. చాలా చిన్న మేకులే” అంది తడబడుతూ.

“సరేలేగానీ నిజంగా నీవు నాయందు చూపే భక్తి భావం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తాయమ్మా. అసలు ఇంటిలో అద్దెకు చేరినవాళ్ళు వాళ్ల సొంత ఇల్లులాగా చూసుకోవాలి. ఆ.. ఏదోలే రెండురోజులుండి పోయే వాళ్లం అని అద్దెవాళ్ళు అనుకోకూడదు. ఏమిటీ వీళ్లంతా రెండురోజులుండి వెళ్లిపోయేవాళ్ళు అని ఇంటి ఓనర్లూ అనుకోకూడదు. ఒకరిమీద ఒకరు అభిమానంగా వుండాలమ్మాయ్. సరేగానీ పక్క పోర్షన్ అడిగేందుకు ఎవరైనా వచ్చారా?” అనడిగింది పిన్నిగారు.

“వచ్చారుగానండి. మీరు పెట్టిన కండిషన్లు వాళ్లకి పడలేదు. కొందరేమో అద్దె ఎక్కువ అంటున్నారు”

“పోనీలే నెమ్మదిగా అనుకూలమైన వాళ్లనే రానీలేగానీ ఇదిగో ఈ టూ లెట్ బోర్డ్ కట్టిపోదామని వచ్చాను” అంది ఆమె తీసుకొచ్చిన బోర్డ్‌ని చూపిస్తూ.

“ఇంతదానికా ఎండలో వచ్చారు? పాపం... ఉండండి. చల్లటి మజ్జిగ ఇస్తాను” అని లోపలికెళ్లి చిక్కటి మజ్జిగ రెండు మామిడిపండు ముక్కలు తెచ్చిపెట్టింది.

“నీవు చాలా మంచిదానివమ్మా అపర్ణా. నీలాంటివాళ్ళే ఆ పక్క పోర్షన్‌లోకి దొరికినా బాగుండు” అందామె మామిడి ముక్క చప్పరిస్తూ.

“సరేనమ్మా. నేను వెళ్లి వస్తాను. ఈ టూలెట్ బోర్డు కట్టించు. ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో. బ్యాచిలర్స్‌కి మాత్రం ఇవ్వొద్దు. మంచి ఫ్యామిలీ వాళ్లకే ఇవ్వు. సరే నేను వెళ్లొస్తాను” అని చెప్పి వెళ్లిపోయిందావిడ.

‘అబ్బా...ఎవరో ఒకరు పక్క పోర్షన్‌లోకి వచ్చినా బావుండును. రెండు నెలలనుండి ఒంటరిగా ఉండలేక ఛస్తున్నా’ అనుకుంది అపర్ణ.

***

“నేనేం చేసేదమ్మాయ్. బ్యాచిలర్స్‌కి ఇవ్వొద్దని చెప్పింది ఇంటావిడ” అంది అపర్ణ ఇల్లు కావాలని వచ్చిన వసంత అనే అమ్మాయితో.

“ఎలాగో వాళ్లకి నచ్చచెప్పి నాకు ఇప్పించండి. నేను త్వరలోనే పెళ్లి చేసుకోబోతున్నాను. ఈలోగా మీకేమీ ప్రాబ్లమ్స్ రానివ్వను” అంది వసంత ప్రాధేయపూర్వకంగా.

“ఇంతగా నీవు అడుగుతున్నావుకాబట్టి ఇంటావిడతో మాట్లాడి చెబుతానులే” అంది అపర్ణ.

“నేను రేపు మళ్లీ వస్తాను. ఎలాగైనా ఆమెనొప్పించి నాకే ఆ ఇల్లు ఇప్పించండి” అని చెప్పి వెళ్లిపోయింది వసంత.

ఇంటావిడ ముందు ససేమిరా ఒప్పుకోకపోయినా ఆ తరువాత అపర్ణ సర్దిచెప్పడంతో ఒప్పుకుంది.

“సరే అమ్మాయ్. నీమీద నమ్మకంతో ఇస్తున్నా. ఆ పిల్ల మంచి ఉద్యోగం చేస్తోందని, నెల నెల అద్దె కరెక్టుగా ఇస్తుందని, అడ్వాన్స్ ఎక్కువ ఇస్తుందని చెప్పావు. సరే ఇవన్నీ అలా వుంచి పెళ్లి కాని పిల్ల. నీవే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి” అంది ఇంటావిడ.

***

వసంత వచ్చి ఇంట్లో చేరిపోయింది. ఆ అమ్మాయికి పెద్ద సామాను లేదు. ఉన్న కొంచెం సామాను టెంపోలో తెచ్చుకుని రెండు రోజుల్లో సామానంతా చక్కగా సర్దేసుకుంది.

ఉదయం ఎనిమిది గంటలకే ఆఫీసుకు వెళ్లిపోతే తిరిగి సాయంకాలం ఎనిమిదింటికి వచ్చేది. అంతవరకూ పక్కన తోడంటూ ఎవరూలేక బోర్ అనిపించేది అపర్ణకి.

భర్త తొమ్మిదింటికే వెళ్లిపోతాడు. పెళ్లయి పదేళ్లయినా పిల్లలు లేరు. ఇంటావె చెప్పినట్లు ఫ్యామిలీ వాళ్లకి ఇల్లు ఇచ్చినా తోడుగా ఉండే వాళ్ళు. ఏమిటో ఈ అమ్మాయికి ఇచ్చాను... అనుకుని బాధపడేది అప్పుడప్పుడు.

కానీ రానురాను ఆ దిగులు దూరం అయిపోయింది.

వసంత వున్నప్పుడు సెలవు రోజుల్లో అపర్ణతో బాగా కలసి మాట్లాడుతూ వుండేది. కొద్దిరోజుల్లోనే ఇద్దరిలో అన్యోన్యత పెరిగిపోయింది. అపర్ణ భర్తని అన్నయ్యా అని, అపర్ణను వదినా అని పిలుస్తూ వాళ్లతో కలివిడిగా ఉంటే, పిల్లలులేని బెంగ కొంచెం తీరినట్లు అనిపించేది ఆ దంపతులకు. వాళ్లల్లోని ఐక్యమత్యం చూసి ఇంటావిడ కూడా సంతోషించింది.

***

సంతోషంగా కలివిడిగా ఉండే వసంత కొద్దిరోజులుగా చాలా ముభావంగా వున్నట్లు అనిపించి ఏమిటని అడిగితే చెప్పేదికాదు. అసలు మాట్లాడేది కాదు, నవ్వేది కాదు. ఏదో తీరని వ్యధతో కుమిలిపోతున్నట్లు కనిపించేది. అదేమిటో... అపర్ణకు అంతు చిక్కలేదు. ఏదైనా ప్రేమలో పడిందేమో కనుక్కో అన్నాడు అపర్ణ భర్త.

‘అదే నాకు భయంగా వుంది. పాపం చిన్నపిల్ల. తల్లీదండ్రీ కూడా లేరు. దూరపు బంధువులు ఎవరూ పట్టించుకోరు. ఎలాగైనా అసలు విషయం కనుక్కోవాలి’ అనుకుంది.

***

ఆ రోజు ఆదివారం. అపర్ణ ఉదయాన్నే లేచి టీ చేసుకుని భర్తకు ఒక కప్పు ఇచ్చి అలవాటు ప్రకారం వసంతకూ ఒక కప్పు తీసుకుని వరండాలోకి వెళ్లి కేక పెట్టింది. ఒక్క పిలుపుతోనే పరుగెత్తుకొచ్చే వసంత నాలుగు పిలుపులు పిలిచినా రాలేదు.

‘ఆదివారం మీ చేతి కాఫీ తాగాలి వదినా’ అని

ఉదయాన్నే వచ్చి వాళ్ల దగ్గర కూర్చుని కాఫీ తాగే వసంతకు ఏమయింది? ఎంత పిలిచినా ఉలుక పలుకూ లేదు అనుకుంటూ కిటికీ దగ్గరకు వెళ్లి లోనికి చూసింది. అంతే... ఆమె స్తంభించిపోయిందో క్షణం.

★★★

వసంత వెక్కి వెక్కి ఏడుస్తోంది అపర్ణ వడిలో తల దాచుకుని. అలా ఏడుస్తున్న వసంతని చీవాట్లు పెడుతూ అపర్ణ కూడా ఏడుస్తోంది.

"అపర్ణా! వూరుకో. అసలే ఆ అమ్మాయి బెదిరిపోయి వుంటే నువ్వు ఇంకా తిట్టి ఏడిపిస్తున్నావు'' అన్నాడు ఆమె భర్త ఆనంద్.

"అది కాదండీ. వురి వేసుకుని చచ్చిపోతే తన సమస్య తీరిపోతుందా? అసలు మనం వున్నామని, దాని బాగోగులు చూస్తున్నామని మనతో ఒక్క మాటయినా చెప్పిందా? అవునులే ఎంతైనా నేను పరాయిదాన్ని కదా'' అంది నిష్ఠూరంగా.

"అది కాదు వదినా. నేను అలా అనుకోలేదు. ఒక్కసారిగా విషయం తెలిసి తట్టుకోలేకపోయాను'' అంది ఏడుస్తూనే.

"చెల్లెమ్మా! ఇలాంటి సమయాల్లోనే ధైర్యం కావాలమ్మా. చూడు ఆ అబ్బాయిని ముందే చూపెట్టి వుంటే మేమే వాళ్లతో మాట్లాడి నీ పెళ్లి జరిపించేవాళ్లం'' అన్నాడు అపర్ణ భర్త ఆనంద్.

"అది కాదన్నయ్యా! మాకు పెద్ద పరిచయం లేదు. నిన్ను పెళ్లి చేసుకుంటాను మా అమ్మావాళ్లతో మాట్లాడి..అని అతనే చెప్పాడు. మా ఆఫీసులో పనిచేసే అతనే. కానీ వాళ్లమ్మ వాళ్ళు నిర్బంధించి అయిదు లక్షల కట్నంతో అతనికి నిన్ననే పెళ్లి జరిపించేసారు. అందుకే నేను ఈ అన్యాయాన్ని తట్టుకోలేకపోయాను'' అంది విచారంగా.





ధనం మూలం...

'కోటి విద్యలు కూటికొరకే' అన్నట్టు 'దనం మూలం ఇదం జగత్' అనాలేమో. ఇప్పుడు సినిమా తారలు వరుస సినిమా ఆఫర్లతో తెగ బిజీ అయిపోతూ నాలుగు డబ్బులు సంపాదించుకుంటున్నారు. అందాల తార భూమిక ఇప్పుడు ఇలాగే చేస్తోంది. 'నేనే సినిమా ఆఫర్ వచ్చినా ముందుగా కథ గురించి ఆలోచిస్తాను. ఆ తర్వాత నాకిచ్చే రెమ్యూనరేషన్ గురించి. అన్నట్టు ఏ ఆఫర్ వచ్చినా ఒప్పుకోవడం నా తత్వం కాదు. ఎప్పుడూ సినిమాలంటూ బిజీగా ఉండను. కాస్త రిలాక్స్ అవుతుంటాను' అంటోంది భూమిక. ఆమె ఆలోచనే ఆమెని ఆనందంగా ఉంచుతున్నట్టుంది.

"సమయానికి వదిన రాబట్టి నిన్ను రక్షించుకోగలిగాం. ఆత్మహత్య మహాపాపం. కష్టం అయినా నష్టం అయినా చివరివరకూ జీవితాన్ని భరించి సఫలీకృతం చేసుకోవాలమ్మా" అన్నాడు ఆనంద్.

"అసలు నీవు ఇలా అర్ధాంతరంగా వెళ్లిపోతే నిన్ను ఓడించిన నీ ప్రత్యర్థికి ఇంకా లాభం చేసినదానవవుతావుగానీ అలాంటివాడికి గుణపాఠం నేర్పినదానివి అవుతావా? అతను అంత దర్జాగా వేరే అమ్మాయి మెడలో తాళి కట్టాడు. మరి నీవు? ఏం తప్పు చేసావని చావాలి. నీలో ధైర్యం లేక కాదు. నీవు అతనికి మనసిచ్చావు. అతను నీకు మనసు ఇవ్వనప్పుడు నీవెందుకు ఇలా చేయాలి? చదువుకున్న స్త్రీలోని సబలత్వం ఇదేనా? చెప్పు వసంతా" అని నిలదీసి అడుగుతున్న అపర్ణను పట్టుకుని భోరున ఏడ్చింది వసంత.

"పిల్లలు లేక ఒంటరిగా వున్న మాకు నీ రాక, నీ స్నేహం ఎంతో ఉత్సాహం కలిగించింది. ఇంత బాగా చూసుకుంటున్న అన్నయ్య, వదిన్ని కూడా మరచిపోయావా?" అంది అపర్ణ.

"వదినా! నన్ను క్షమించు. మనసు గాయపడి ఈ పనికి పాల్పడ్డాను" అది వసంత.

ఇంకెప్పుడూ ఇలా పిరికిగా ప్రవర్తించనని వసంత నుంచి మాట తీసుకుంది అపర్ణ.

★★★

అపర్ణ, ఆనంద్‌ల ఓదార్పుతో, వాళ్ళు చూపే ఆప్యాయతతో వసంత త్వరలోనే మామూలు మనిషయింది. కొద్దిరోజులకు ఆనంద్‌కు తెలిసిన సుమంత్ అనే అబ్బాయి వసంతను ఇష్టపడి పెళ్లి చేసుకుంటాననడం అందరికీ ఆనందాన్ని కలిగించింది. వసంత ముందు మౌనంగా వున్నా సుమంత్‌లోని మంచితనానికి మనసుకి కలిగిన గాయాన్ని మరచి 'అంతా అన్నయ్య, వదిన ఇష్టం' అని చెప్పేసింది.

పెళ్లి సింపుల్‌గా జరిగింది. పక్కపక్క పోర్షన్‌లో వుంటున్నా సొంతవాళ్లలాగా కలసిపోయారని అందరూ మెచ్చుకున్నారు. ఒక్కోసారి అనుబంధాలు అపురూపంగా తయారవుతాయి అనుకుంది అపర్ణ. సంవత్సరం తరువాత వసంతకి ఆడపిల్ల పుట్టింది. ఎంతో అన్యోన్యంగా వున్న వాళ్లకు సడెన్‌గా ఒక మార్పు వచ్చింది. ఆ మార్పు అందర్నీ కదలించింది.

★★★

మూడురోజులనుండి అన్నం నీళ్ళు మానేసి ఏడుస్తూ కూర్చుంది అపర్ణ. ఆమెను ఆనంద్ ఎంతగానో ఓదార్చాడు. అయినా ఆమె బాధ వర్ణనాతీతంగానే వుంది. సుమంత్‌కి ప్రమోషన్ వచ్చి సూరత్‌కి ట్రాన్స్‌ఫర్ చేసారు. సుమంత్ ఓఎన్‌జిసిలో ఇంజనీర్. అందుకే మంచి పదవి మీద అక్కడకు పంపిస్తున్నారు. ఇప్పుడు వీళ్లందరూ ఉండేది విజయవాడలో. కానీ అపర్ణే వసంతవాళ్ళు వెళ్లిపోతుంటే తట్టుకోలేకపోతోంది.

అసలు ఈ రోజుల్లో సొంతవాళ్ళు, తోడబుట్టిన వాళ్ళు కూడా కలసి ఉండని ఈ రోజుల్లో ఆ రెండు కుటుంబాలు అంత అన్యోన్యంగా కలసిమెలసి ఉండడం ఒక అద్భుతం. అందుకే అంటారు అన్నింటికీ మనసు కారణమని. మనసులు కలిస్తే బలీయమైన బంధం ఏర్పడుతుంది. అదే అనుబంధం. ఆ అనుబంధంలో అతీతమైన అనుభూతులు... అనురాగాలు నిండి వుంటాయి.

★★★

వసంత వాళ్ళున్న పోర్షన్ ఖాళీచేసి సామానంతా లారీలోకి ఎక్కించేసారు. ఇల్లంతా ఖాళీగా వుంది. అపర్ణ హృదయం మాత్రం భరించరాని బరువుగా వుంది. చీర, జాకెట్, పసుపు కుంకుమలు పళ్లెంలో పెట్టి, బొట్టు పెట్టి వసంత చేతికిచ్చింది.

ఆప్యాయంగా అందుకున్న వసంత కళ్లల్లో నీళ్ళు నిండుకున్నాయి. అపర్ణ కాళ్ళకు నమస్కరించింది.

"క్షేమంగా వెళ్లిరండి" అంటూ వసంతను దీవించింది అపర్ణ.

"నా ప్రాణాన్ని కాపాడి, నా జీవితానికి ఒక గమ్యం చేకూర్చి నన్ను ఒక మనిషిగా తీర్చిదిద్ది అనురాగంతో ఆదరించి, నా జీవితానికి దారి చూపిన దేవతవు నీవు. అందుకే ఇదే నేనిచ్చే చిరు కానుక" అంటూ తన కూతుర్ని అపర్ణ చేతుల్లో పెట్టింది వసంత.

అనుకోని ఈ పరిణామానికి అందరూ ఆశ్చర్యపోయారు. ఇది కలా నిజమా? అని ఆశ్చర్యపోయింది అపర్ణ.

"నాకు తెలుసు వదినా... నీకు పిల్లలంటే ఎంత ఇష్టమో. ఇక మీదట ఈ పాపకు తల్లివి నీవే" అంటున్న వసంత గొంతు బొంగురుపోయింది. కన్నీళ్లను ఆపుకుంటూ "ఈ నిర్ణయానికి తిరుగు లేదు" అని సుమంత్ చేయి పట్టుకుని గబగబా వెళ్లిపోయింది. ఆశ్చర్యంతో అపర్ణ నిశ్చేష్టురాలై వసంత వెళ్లినవైపే చూస్తుండిపోయింది. పాప ఏడ్పుతో ఉలిక్కిపడి చూసింది. బుల్లి పెదాలు సాగదీసి ఏడుస్తున్న ఆ పసికందుని అనిర్వచనీయమైన ఆనందంతో గుండెలకు హత్తుకుంది.

★


మీరు చెప్పినట్టే నే పాలసీ చేస్తా మరి నే చెప్పినన్ని బాంబులు పేల్చుతారా !?
"!?*"
STOP
L.I.C ఏజెంట్
దసరా బాంబులు
పరమేశ్వర్.,